జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం



## మహబూబ్‌నగర్

నాగర్ కర్నూల్, వనపర్తి
జోగులాంబ గద్వాల
నారాయణపేట





బుధవారం, మే 13, 2026 | పేజీలు :5


# మొక్కజొన్న, ధాన్యం కొనుగోళ్లలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలి

- సీఎం రేవంత్ రెడ్డి

-కొనుగోలు కేంద్రాల్లోనే నాణ్యత పరిశీలన పూర్తి చేసి వెంటనే రశీదులు ఇవ్వాలి.

-స్థానిక హమాలీలను వంద శాతం వినియోగించి ఎక్కడా కొరత రాకుండా చూడాలి.

-ఖాళీగా ఉన్న ట్రాక్టర్లు, డీసీఎంలు సహా అన్ని వాహనాలను రవాణాకు వినియోగించాలి.

-మొక్కజొన్న, ధాన్యం కొనుగోళ్లపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి




నారాయణపేట ప్రతినిధి మే 12 ప్రజా జ్యోతి

మొక్కజొన్న,ధాన్యం కొనుగోళ్లలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి తెలిపారు.మొక్కజొన్న, ధాన్యం కొనుగోళ్లపై రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వర రావు, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, వాకిటి శ్రీహరి, సీతక్క, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణా రావు లతో కలిసి అన్ని జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. గ



## విద్యాసంస్థల్లో మౌలిక వసతులు కల్పించడం

# ప్రభుత్వ బాధ్యత

- గత ప్రభుత్వం విద్యావ్యవస్థను నిర్వీర్యం చేసింది

-ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



మహబూబ్‌నగర్, మే 12 ( ప్రజా జ్యోతి బ్యూరో )

మహబూబ్‌నగర్ నగరంలోని పురాతన ఎంబీసీ జూనియర్ కళాశాలలో ముడా నిధుల రూ.18 లక్షలతో నిర్మించనున్న టాయిలెట్ భవనానికి ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యాసంస్థల్లో కనీస మౌలిక వసతులు కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని పేర్కొన్నారు. గత ప్రభుత్వం విద్యాసంస్థలలో కనీస సౌకర్యాలు కల్పించడంలో పూర్తిగా విఫలమై విద్యావ్యవస్థను నిర్వీర్యం చేసిందని ఆరోపించారు. ఎంబీసీ జూనియర్ కళాశాల ద్వారా ఎంతో మంది విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించి

# ధాన్యం బస్తాల లోడింగ్,అన్ లోడింగ్ వేగంగా పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్ సీ హెచ్ ప్రియాంక



మద్దూర్ మండల ప్రతినిధి ప్రజాజ్యోతి మే12:కొనుగోలు కేంద్రాల్లో కాంటాలు పూర్తయిన ధాన్యం బస్తాలను వెంటనే లోడింగ్ చేయించాలని,అలాగే రైస్ మిల్లర్లు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ద్వారా వచ్చిన లారీల్లోని బస్తాలను త్వరగా అన్ లోడింగ్ చేయించాలని జిల్లా కలెక్టర్ సీ హెచ్ ప్రియాంక ఆదేశించారు.రబీ ధాన్యం సేకరణలో భాగంగా కేంద్రాల వద్ద లోడింగ్, మిల్లుల వద్ద లారీల అన్లోడింగ్ జాప్యం జరుగుతున్నదని తమ దృష్టికి వచ్చిందని,రెండు రోజుల్లో కేంద్రాల్లో ఉంచిన ధాన్యం బస్తాల లోడింగ్ పూర్తి కావాలని ఆమె స్పష్టం చేశారు.మంగళవారం కలెక్టర్ జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ కుమార్ తో

# ధాన్యం బస్తాల లోడింగ్,అన్ లోడింగ్ వేగంగా పూర్తి చేయాలి

కలిసి జిల్లాలోని మద్దూరు,పల్లెగడ్డ తండా, దోరేపల్లి, గుండుమాల్, అమ్లికుంట పీ ఏ సి ఎస్, ఐ కె పీ కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.ముందుగా మద్దూరు కొనుగోలు కేంద్రానికి వెళ్లిన కలెక్టర్ ఇంతవరకు కేంద్రంలో ఎన్ని బస్తాల ధాన్యం కొనుగోలు చేశారని? ఇంకా ఎన్ని బస్తాల ధాన్యం విక్రయానికి వస్తుందని ? ప్రస్తుతం కేంద్రంలో ఎన్ని బస్తాలు ఉన్నాయని ప్రశ్నించారు. ఇప్పటివరకు 13 వేల బస్తాలు కొనుగోలు చేశామని, ఇంకో 10 వేల బస్తాలు విక్రయానికి వచ్చే అవకాశం ఉందని, కేంద్రంలో ప్రస్తుతం 5 వేల బస్తాలున్నాయని, లారీల కొరత కారణంగా లోడింగ్ నిలిచి పోయిందని కేంద్రం ఇన్ ఛార్జ్ కలెక్టర్ కు వివరించారు. స్పందించిన కలెక్టర్ వెంటనే ఆర్ టీ వో మేనకా గాంధీ కి ఫోన్ చేసి మాట్లాడి, వెంటనే మద్దూరు, గుండుమాల్, కోస్గి మండలాల పరిధిలోని కొనుగోలు కేంద్రాలలో నిల్వ ఉన్న ధాన్యం బస్తాలను లోడింగ్ చేసేందుకు వాహనాలను ( లారీలు) తెప్పించాలని ఆదేశించారు. తరవాత పల్లెగడ్డ తాండ కు చెందిన ఐకేపీ కేంద్రానికి వెళ్లి ధాన్యం కుప్పలను చూసి తేమ శాతాన్ని, ప్యాడీ క్లీనర్ ను పరిశీలించారు. ఆ కేంద్రంలో నిల్వ ఉన్న బస్తాలను లోడింగ్ చేసేందుకు 4 లారీలు కావాలని నిర్వాహకులు కలెక్టర్ ను కోరగా,లారీలు సమకూర్చి బుధవారం సాయంత్రం వరకు ధాన్యం బస్తాలను లోడింగ్ చేయించాలని సివిల్ సప్లై అధికారి సైదులు కు సూచించారు. అనంతరం దోరేపల్లి వరి కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు.ధాన్యం బస్తాల తుకాన్ని చెక్ చేశారు. కేంద్రంలో నిల్వ ఉన్న బస్తాలను అవసరమైతే ట్రాక్టర్ల ద్వారా మిల్లులకు తరలించాలని ఆమె తెలిపారు. కొనుగోలు కేంద్రంలో తాగునీటి వసతి కల్పించాలన్నారు. ఆ తర్వాత గుండుమాల్ వరి కొనుగోలు కేంద్రానికి వెళ్లి ఎంత మంది రైతులకు ధాన్యం డబ్బులు వారి ఖాతాల్లో జమ అయ్యాయని కేంద్రం ఇన్ ఛార్జ్ ని ప్రశ్నించగా 70 మంది రైతులకు డబ్బులు పడ్డాయని ఇన్ ఛార్జ్ కలెక్టర్ కు తెలిపారు. టాబ్ ఎంట్రీ ఎప్పటికప్పుడు చేయాలని చెప్పారు. కేంద్రంలో టార్పా లైన్లను అందుబాటులో ఉంచాలన్నారు. అనంతరం కోస్గి మండలం కడెం పల్లి మహా లక్ష్మి రైస్ మిల్లును సందర్శించారు.మిల్లు యజమానితో మాట్లాడుతూ ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాల నుండి వచ్చిన దాన్యం బస్తాలను అన్ లోడింగ్ చేయించాలన్నారు. మిల్లుకొచ్చిన లారీలు వెంటనే అన్లోడ్ చేసుకుని తిరిగి కొనుగోలు కేంద్రాలకు పంపించాలని ఆదేశించారు. అవసరమైతే హమాలీలను ఎక్కువ మందిని ఏర్పాటు చేసుకొని అన్లోడ్ ను పెంచాలన్నారు. రానున్న 10 రోజులు జిల్లాలో ధాన్యం కొనుగోలును వేగవంతం చేయాలని, ప్రత్యేకించి ప్రభుత్వ కేంద్రాల ధాన్యం కొనుగోలును వేగవంతం చేయాలన్నారు. వ్యవసాయ ,రెవెన్యూ, ఆర్టీవో, పోలీస్ శాఖల అధికారులు సమన్వయంతో కొనుగోళ్లు సజావుగా జరిగేలా, ధాన్యం బస్తా లోడింగ్, అలాగే రైస్ మిల్లులకు వెళ్లిన లారీల్లోనీ బస్తాలను అన్ లోడింగ్ చేసే వరకు దగ్గరుండి పర్యవేక్షణ చేయాలని, రెండు రోజుల పాటు ఆయా మండలాల లోనే అధికారులు అందుబాటులో ఉండాలన్నారు. కేంద్రాల్లో లోడింగ్, మిల్లుల వద్ద అన్ లోడింగ్ చేసే ఫోటోలను ఎప్పటికప్పుడు తనకు పంపించాలని కలెక్టర్ ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. చివరగా గుండుమాల్ మండలం అమ్లికుంట కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఆ కేంద్రంలో కొనుగోలు చేసిన 1500 బస్తాలు లోడింగ్ చేసేందుకు వాహనాలు రావడం లేదని అమ్లికుంట నుంచి బొగారాం వెళ్ళే దారి ఇరుకుగా ఉన్నందున పెద్ద వాహనాలు( లారీలు) రావడం కష్టమని, ట్రాక్టర్ల ద్వారా బస్తాలను లోడింగ్ చేసి మిల్లులకు తరలించాలని రైతులు కలెక్టర్ ను కోరారు. కేంద్రానికి ట్రాక్టర్లు తెప్పించి బుధవారం సాయంత్రం వరకు ధాన్యం బస్తాలు లోడింగ్ చేయించి మిల్లులకు తరలించే వరకు దగ్గరుండి చూసుకోవాలని తహసిల్దార్, వెహికల్ ఇన్స్పెక్టర్ లకు ఆమె సూచించారు.

ఆయా కార్యక్రమాలలో పౌరసరఫరాల జిల్లా మేనేజర్ సైదులు, డిసీఓ హరి ప్రసాద్, తహసిల్దార్లు మహేష్, భాస్కర్, బక్క శ్రీనివాస్, సీఐ సైదులు, ఏవోలు, ఇతర అధికారులు, తదితరులు ఉన్నారు.

## మొక్కజొన్న, ధాన్యం కొనుగోళ్లలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలి

నారాయణపేట ప్రతినిధి మే 12 ప్రజా జ్యోతి

మొక్కజొన్న,ధాన్యం కొనుగోళ్లలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి తెలిపారు.

మొక్కజొన్న, ధాన్యం కొనుగోళ్లపై రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వర రావు, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, వాకిటి శ్రీహరి, సీతక్క అడ్లూరి లక్ష్మణ్ కుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణా రావు లతో కలిసి అన్ని జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలు నుంచి జిల్లా కలెక్టర్ సీ హెచ్ ప్రియాంక, అదనపు కలెక్టర్ రెవిన్యూ శ్రీను తో కలిసి పాల్గొన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ మొక్కజొన్న, ధాన్యం కొనుగోళ్లలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా జిల్లా యంత్రాంగం సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.

జిల్లాలో ఉన్న ప్రతి ప్రైవేట్ గోదామును అవసరమైతే ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకొని నిల్వ సదుపాయాలను పెంచాలని సూచించారు. కమ్యూనిటీ హాళ్లు, రైతు బజార్లను తాత్కాలిక షెడ్లుగా వినియోగించాలని ఆదేశించారు. అవసరమైన వాహనాల ఏర్పాట్లు వెంటనే పూర్తి చేయాలని సూచించారు.

జిల్లాలో స్థానిక హమాలీలను వంద శాతం వినియోగించుకునేలా కార్యాచరణ రూపొందించాలని, ఎక్కడా హమాలీల కొరత రాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. హమాలీలు అధిక మొత్తంలో డబ్బు డిమాండ్ చేస్తే వారి లైసెన్సులను రద్దు చేయాలని, కొనుగోలు కేంద్రాల్లోనే నాణ్యత పరిశీలన అనంతరం రైతులకు వెంటనే రశీదులు ఇవ్వాలని, రైస్ మిల్లుల వద్ద ఎలాంటి కోతలు ఉండకూడదని ఆదేశించారు. పంట రవాణా కోసం ఖాళీగా ఉన్న అన్ని వాహనాలు, ట్రాక్టర్లు, డీసీఎం లను పూర్తి స్థాయిలో వినియోగించాలని అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల వద్ద టార్పాలిన్ కవర్లు సిద్ధంగా ఉంచాలని సూచించారు. తడిసిన ధాన్యం కొనుగోళ్లకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ప్రతి రోజు టెలీకాన్ఫరెన్స్ నిర్వహించి కొనుగోళ్ల పురోగతిని సమీక్షించాలని ఆదేశించారు.

పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 8,575 ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా 25 లక్షల 78 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్లు తెలిపారు. రైతులకు కనీస మద్దతు ధర చెల్లింపుల కోసం ఇప్పటివరకు 3 వేల 873 కోట్లను విడుదల చేసినట్లు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 18 కోట్ల 68 లక్షల గన్నీ సంచులను అందుబాటులో ఉంచామని, ఎటువంటి కొరత లేదని స్పష్టం చేశారు. జిల్లా కలెక్టర్లు హమాలీలు, రవాణా సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని మంత్రి ఆదేశించారు. క్షేత్రస్థాయిలో ఎలాంటి సమస్యలు ఉన్నా వెంటనే ఫీడ్‌బ్యాక్ అందేలా వ్యవస్థ ఉండాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల వద్ద గన్నీ సంచులు, హమాలీలు, రవాణా వాహనాల కొరత లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రైతులకు చెల్లింపులు వేగంగా జరిగేలా ట్యాబ్ ఎంట్రీలు వెంటనే పూర్తి చేయాలని సూచించారు.

వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ భారీగా మొక్కజొన్న దిగుబడి వచ్చిందని, రైతులు ఇబ్బందులు పడకుండా కొనుగోళ్లు సజావుగా నిర్వహించాలని అన్నారు. ఇతర రాష్ట్రాల నుంచి ధాన్యం, మొక్కజొన్న తెలంగాణలోకి రాకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని మంత్రి ఆదేశించారు. అవసరమైన బందోబస్తు, విజిలెన్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. వర్షాల సూచనలపై ఎప్పటికప్పుడు సమీక్ష నిర్వహిస్తూ కొనుగోళ్ల వేగాన్ని పెంచాలని అధికారులను ఆదేశించారు.

రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణా రావు మాట్లాడుతూ రాష్ట్రంలో పెద్ద ఎత్తున ధాన్యం, మొక్కజొన్న కొనుగోళ్లు జరుగుతున్నాయని, రాబోయే ఒక నెల అత్యంత కీలకమని, రైతులకు ఎలాంటి నష్టం కలగకుండా పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని సూచించారు.

ఈ సమావేశంలో డిఆర్డిఓ వెంకట్ రాములు,

డిఎం సివిల్ సప్లై సైదులు, పౌర సరఫరాల శాఖ అధికారి బాల్ రాజ్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యాసంస్థల్లో మౌలిక వసతులు కల్పించడం ప్రభుత్వ బాధ్యత

జీవితంలో స్థిరపడ్డారని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఈ కళాశాల నుంచి మరెంతో మంది విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు.అనంతరం ఎమ్మెల్యే కళాశాల తరగతి గదులను పరిశీలించి అక్కడి వసతులు, సౌకర్యాలు, అందుబాటులో ఉన్న కోర్సుల వివరాలను కళాశాల ప్రిన్సిపాల్ పీ.కే. తిమోతిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వినోద్ కుమార్, నాయకులు చిన్న రాజు, బైటర్ రాజేందర్, సామెల్ దాసరి, ఎంబీసీ చర్చ్ ఉపాధ్యక్షులు జాకబ్ డేవిడ్, స్టీవెన్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ కార్పొరేషన్ రుణాల ధ్రువపత్రాల పరిశీలన

**-ఈ నెల 13న మండల కార్యాలయంలో నిర్వహణ**

**-ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరుకావాలి : ఎంపీఓ రామస్వామి**



**చిన్నంబావి, మే 12 (ప్రజాజ్యోతి)**

చిన్నంబావి మండలంలో ఎస్సీ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వం అమలు చేస్తున్న 2025–26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఎస్సీ కార్యాచరణ ప్రణాళిక సబ్సిడీ రుణాల దరఖాస్తుదారుల ఒరిజినల్ ధ్రువపత్రాల పరిశీలన ఈ నెల 13న నిర్వహించనున్నట్లు మండల ఎంపీఓ రామస్వామి తెలిపారు.మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ.. రుణాలకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు తప్పనిసరిగా తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో మండల ప్రజాపరిషత్ కార్యాలయానికి హాజరుకావాలని సూచించారు.ఆధార్ కార్డు, కుల ధ్రువీకరణ పత్రం, ఆదాయ ధ్రువీకరణ పత్రం, బ్యాంక్ పాస్‌బుక్, రేషన్ కార్డు తదితర అవసరమైన పత్రాలను వెంట తీసుకురావాలని పేర్కొన్నారు.ధ్రువపత్రాల పరిశీలన అనంతరం అర్హుల ఎంపిక ప్రక్రియ చేపట్టనున్నట్లు తెలిపారు. అర్హులైన లబ్ధిదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

## బండి భగీరథ్‌ని అరెస్ట్ చేయాలి




నారాయణపేట ప్రతినిధి మే 12 ప్రజా జ్యోతి

మంగళవారం నారాయణపేట జిల్లా కేంద్రంలోని అంబెద్కర్ చౌరస్తాలో నిరసన తెలిపి అంబెద్కర్ గారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది

.. కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కుమారుడిపై పోక్సో కేసు నమోదైనప్పటికీ, నిందితుడిని అరెస్టు చేయల్సిన అధికారులను ప్రభావితం చేస్తూ సీఎం రేవంత్ రెడ్డి కాపాడే ప్రయత్నం చేస్తున్నట్లు కనిపిస్తోందని అన్నారు.దేశ ప్రధానమంత్రి గారు భేటీ పడవో భేటీ బచావో అంటారుకానీ కేంద్ర సహాయమంత్రి బండి సంజయ్ గారు మాత్రం బెటా భగవో భేటా బచావో అంటున్నారు

18 సంవత్సరాల లోపు బాలికల విషయంలో హనీ ట్రాప్ అనే వాదన వర్తించదని, మైనర్ బాలికపై హనీ ట్రాప్ కేసు పెట్టడమే అధికార దుర్వినియోగానికి నిదర్శనం అని పేర్కొన్నారు

ఈ కార్యక్రమంలో. నరేష్ కుమార్. షేక్ సామి, భరత్ కుమార్ రెడ్డి, తౌఫిక్. అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మిల్లర్లు,అధికారులు సమన్వయంతో పనిచేయాలి

గద్వాల మే 12(ప్రజా జ్యోతి ప్రతినిధి):ధాన్యం కొనుగోలు ప్రక్రియలో రైతులకు ఇబ్బందులు లేకుండా మిల్లర్లు,సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేయాలని అదనపు కలెక్టర్ మధుమోహన్ (రెవిన్యూ)అన్నారు.మంగళవారం కలెక్టరేట్లోని తన ఛాంబర్ లో అదనపు కలెక్టర్ రైస్ మిల్లర్లతో సమావేశమై మాట్లాడారు.ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు ఇబ్బందులు పడకుండా సకాలంలో మిల్లులకు ధాన్యం తరలిస్తామని,ఇందుకు మిల్లర్లు సహకరించాలన్నారు.ప్రతి మిల్లు వద్ద ధాన్యం దించేటప్పుడు పర్యవేక్షణ సిబ్బందిని నియస్తామన్నారు.తప్పులు చేసినప్పుడు మిల్లర్లపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని,అలాంటి పరిస్థితులు రానివద్దన్నారు.నిబద్ధతతో వ్యవహరిస్తే మిల్లర్లకు ఎలాంటి సమస్యలు రావన్నారు. మిల్లర్లు తెలియజేసిన సమస్యలను పరిష్కరించేందుకు తమ వంతుగా కృషి చేస్తామన్నారు.ఈ సమావేశంలో జిల్లా పౌరసరఫరాల అధికారి స్వామి కుమార్,మేనేజర్ విమల,రైస్ మిల్లర్ల సంఘం ప్రతినిధులు రామలింగేశ్వర్ కామ్లే,తదితరులు పాల్గొన్నారు.



# జాతీయ డిమాండ్ల దినోత్సవం సందర్భంగా ఎల్ఐసీ ఉద్యోగుల సంఘీభావ నిరసన

## -కార్మిక హక్కుల పరిరక్షణకై కేంద్ర ప్రభుత్వంపై ఎల్ఐసీ నాయకుల డిమాండ్



**గద్వాల (ప్రజా జ్యోతి) మే 12:**
జోగులాంబ గద్వాల జిల్లాలోని లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా కార్యాలయంలో మంగళవారం మధ్యాహ్న భోజన విరామ సమయంలో జాతీయ డిమాండ్ల దినోత్సవం సందర్భంగా సంఘీభావ నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా బ్రాంచ్ ప్రధాన కార్యదర్శి బంగి రంగారావు మాట్లాడుతూ..దేశవ్యాప్తంగా కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై కేంద్ర కార్మిక సంఘాలు,స్వతంత్ర రంగాల సమాఖ్యలు ఇచ్చిన పిలుపు మేరకు మే 12ను జాతీయ డిమాండ్ల దినోత్సవంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.కార్మిక హక్కుల పరిరక్షణ కోసం జరుగుతున్న పోరాటాలకు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నామని పేర్కొన్నారు.ఈ సందర్భంగా కార్మిక సంఘాల ప్రధాన డిమాండ్లను వెల్లడిస్తూ

అరెస్టు చేసిన కార్మికులు, కార్యకర్తలను ఎటువంటి షరతులు లేకుండా వెంటనే విడుదల చేయాలని,తప్పుడు కేసులను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.

కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్స్‌ను రద్దు చేసి, ట్రేడ్ యూనియన్లతో త్రైపాక్షిక చర్చలు జరపాలని కోరారు.కనీస వేతనాన్ని నెలకు రూ.26 వేలుగా నిర్ణయించాలని విజ్ఞప్తి చేశారు.8 గంటల పని విధానాన్ని కచ్చితంగా అమలు చేసి, అదనపు పనికి రెట్టింపు ఓవర్‌టైమ్ వేతనం చెల్లించాలని అన్నారు.కాంట్రాక్ట్ కార్మికులకు సమాన వేతనాలు,సౌకర్యాలు కల్పించి వారిని రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు.ఎల్పీజీ ధరలను తగ్గించి అత్యవసర వస్తువుల ధరలను నియంత్రించాలని ప్రభుత్వాన్ని కోరారు.

ఈ కార్యక్రమంలో రంగారావు,ఉదయ్ కుమార్,అనిల్ కుమార్, రాఘవేంద్ర,కృష్ణ చైతన్య,శైలేష్,ప్రవీణ్ కుమార్,మనీష్,జాన్ బాబు,నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ జమ్ములమ్మ పరశురామ స్వామిని దర్శించుకున్న ఎంపీ డీకే అరుణమ్మ



**గద్వాల మే 12(ప్రజా జ్యోతి):**
నడిగడ్డ భక్తుల ఇలవేల్పు అయిన జమ్మిచేడు శ్రీ జమ్ములమ్మ పరశురామ స్వామి దేవాలయాన్ని మహబూబ్ నగర్ పార్లమెంట్ సభ్యురాలు డీకే అరుణ భరత సింహారెడ్డి దంపతులు మంగళవారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.వారికి ఆలయ ఈవో పురందరు కుమార్,అర్చకులు పూర్ణకుంభ స్వాగతం పలికి దేవాలయంలో అర్చనలు,ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,జోగులాంబ గద్వాల జిల్లా ప్రజలు సకాలంలో వర్షాలు కురిసి,పంటలు పండి సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించినట్టు తెలిపారు.అనంతరం అమ్మవారి తీర్థప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి ప్రధాన కార్యదర్శి డీకే స్నిగ్ధ రెడ్డి,జిల్లా అధ్యక్షులు రామాంజనేయులు,తదితరులు పాల్గొన్నారు.

# వేసవిలోనే రహదారుల నిర్మాణ పనులు పూర్తి చేయాలి

## - నిర్లక్ష్యం వహించే గుత్తేదారులపై చర్యలు తప్పవు : ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



**వనపర్తి ప్రతినిధి, మే 12 (ప్రజాజ్యోతి):**
వనపర్తి నియోజకవర్గ పరిధిలో కొనసాగుతున్న రహదారులు, వంతెనల నిర్మాణ పనులను ప్రస్తుత వేసవిలోనే పూర్తి చేయాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అధికారులకు, గుత్తేదారులకు ఆదేశించారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని రోడ్లు భవనాల శాఖ వసతి గృహం, పంచాయతీరాజ్ శాఖ కార్యాలయంలో ఆయా శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ పరిధిలో పంచాయతీరాజ్, రోడ్లు భవనాల శాఖల ఆధ్వర్యంలో కొనసాగుతున్న రహదారుల నిర్మాణాలపై పూర్తిస్థాయిలో సమీక్ష చేపట్టారు. గ్రామాలు, తండాలు, మండల కేంద్రాలు, జిల్లా కేంద్రాలను అనుసంధానించే రహదారులు, అంతర్గత రోడ్ల నిర్మాణాల్లో ఎలాంటి జాప్యం లేకుండా పనులు వేగవంతం చేయాలని సూచించారు. పెద్దమందడి రహదారి నిర్మాణంలో కొందరు గుత్తేదారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని, ఇటువంటి వారిపై చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పనులు నిలిచిపోకుండా వెంటనే పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. గుత్తేదారులకు బిల్లుల మంజూరులో గతంలో ఆలస్యం జరిగిందని, ఇకపై అటువంటి సమస్యలు లేకుండా బిల్లులు విడుదల అవుతాయని తెలిపారు. వెంటనే పెండింగ్ పనులు ప్రారంభించి నిర్దేశిత గడువులో పూర్తి చేయాలని సూచించారు. సమావేశంలో ఆయా శాఖల సీఈ, ఎస్ఈ, డీఈ, ఏఈలు, గుత్తేదారులు తదితరులు పాల్గొన్నారు.

# మల్దకల్ మండలంలో ఎస్సీ కార్పొరేషన్ రుణాల ఇంటర్వ్యూలు 14న

**మల్దకల్ మే12(ప్రజా జ్యోతి):**
మండల పరిషత్ కార్యాలయం మల్దకల్‌లో ఈ నెల 14వ,తేదీ గురువారం ఉదయం11గంటలకు ఎస్సీ కార్పొరేషన్ రుణాలకు సంబంధించి బ్యాంకు క్లస్టర్ గ్రామ పంచాయతీల వారీగా ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో ఆంజనేయ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.ఈ రుణాల కోసం మొత్తం 115 మంది లబ్ధిదారులు దరఖాస్తు చేసుకున్నారని,అందులో కేటగిరి-1బి కింద 28 మంది, కేటగిరి-3 కింద 87 మంది ఉన్నారని పేర్కొన్నారు.ఇంటర్వ్యూలను నిర్వహించే బ్యాంకులు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మల్దకల్,తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఎల్కూర్,స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గద్వాల,తెలంగాణ గ్రామీణ బ్యాంక్ గద్వాల అని తెలిపారు.కావున రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులు ఈ నెల 14వ, తేదీన తప్పనిసరిగా హాజరు కావాలని ఎంపీడీవో ఆంజనేయ రెడ్డి సూచించారు.

# సొంతింటి కల సాకారం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

## - ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

పెబ్బేరు, మే 12 (ప్రజాజ్యోతి): ఎన్నో ఏళ్లుగా సొంతింటి కల నెరవేరక పాత ఇండ్లలో భయాందోళనల మధ్య జీవిస్తున్న నిరుపేద కుటుంబాలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా శాశ్వత నివాసాన్ని కల్పించిందని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. మంగళవారం పెబ్బేరు మండలం కంచిరావుపల్లి గ్రామంలో నిర్మించిన ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమాలకు ఎమ్మెల్యే హాజరై లబ్ధిదారులకు నూతన వస్త్రాలు అందించి శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గౌరమ్మ-బాలకృష్ణ, బాలేశ్వరమ్మ-రమేష్, పి.హైమావతి-భాస్కర్ గౌడ్, కె.లావణ్య-వినోద్ కుమార్ రెడ్డి, వి.సునిత-రవి, కె.మన్నెమ్మ-మోగులయ్య, జ్యోతి-కృష్ణయ్య, జయమ్మ-పెంటయ్య, కుర్వతమ్మ-వెంకటేష్, అన్నె పార్వతమ్మ-రాముడు, కావేరి-శంకర్ గౌడ్ కుటుంబాలు గృహప్రవేశం నిర్వహించాయి. ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ పాత ఇండ్లలో ఎప్పుడు కూలిపోతాయోనని భయంతో జీవించామని, ఇప్పుడు ప్రభుత్వం రూ.5 లక్షల విలువైన ఇండ్లను మంజూరు చేసి సొంత గూడు కల్పించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. జీవితాంతం కాంగ్రెస్ పార్టీకి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డికి రుణపడి ఉంటామని కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అరుణ జయపాల్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ఈ నెల 13న జరిగే పాలీసెట్‌కు అన్ని ఏర్పాట్లు పూర్తి

**నారాయణపేట ప్రతినిధి మే 12 ప్రజా జ్యోతి**
రాష్ట్రవ్యాప్తంగా ఈ నెల 13వ తేదీన నిర్వహించనున్న పాలిటెక్నిక్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ (పాలీసెట్--2026) పరీక్షకు నారాయణపేట జిల్లాలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా పాలీసెట్ కోఆర్డినేటర్ డా. ఎం. శ్రీనివాసులు తెలిపారు.జిల్లాలో మొత్తం 5 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. అందులో నారాయణపేట పట్టణంలో 3 కేంద్రాలు, కోస్గిలో 2 కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ పరీక్షకు జిల్లాలో మొత్తం 1330 మంది అభ్యర్థులు హాజరుకానున్నారని చెప్పారు.పరీక్ష ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు నిర్వహించబడుతుందని తెలిపారు. పరీక్షా కేంద్రాలలో తాగునీరు, విద్యుత్, ఫర్నిచర్, సీసీ కెమెరాలు, వైద్య సదుపాయాలు తదితర ఏర్పాట్లు పూర్తి చేసినట్లు వివరించారు.అభ్యర్థులు పరీక్షా కేంద్రాలకు ఉదయం 10 గంటలలోపు చేరుకోవాలని, ఒక్క నిమిషం ఆలస్యమైనా పరీక్షకు అనుమతించబడరని స్పష్టం చేశారు. అభ్యర్థులు తప్పనిసరిగా పాలీసెట్ హాల్ టికెట్, ఆధార్ కార్డు, హెచ్‌బీ పెన్సిల్, బ్లూ లేదా బ్లాక్ బాల్ పాయింట్ పెన్, ఎరేజర్ వెంట తీసుకురావాలని సూచించారు.ఎలక్ట్రానిక్ పరికరాలు, సెల్ ఫోన్లు, కాలిక్యులేటర్లు పరీక్షా కేంద్రాలకు అనుమతించబడవని తెలిపారు.పరీక్షను ప్రశాంత వాతావరణంలో, పారదర్శకంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం, విద్యాశాఖ అధికారులు, కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్లు, ఇన్విజిలేటర్లు సమన్వయంతో పనిచేస్తున్నారని తెలిపారు. పరీక్ష విజయవంతం కావడానికి సహకరిస్తున్న ప్రతి ఒక్కరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు.



# పదేళ్ల కలకు కాంగ్రెస్ పాలనలో సాకారం

– వడ్డేపల్లి రహదారి పనులకు గ్రామస్తుల హర్షం

అడ్డాకుల, మే 12 ( ప్రజా జ్యోతి )
ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న వడ్డేపల్లి గ్రామ రహదారి కల ఇప్పుడు నెరవేరబోతుండటంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. దేవరకద్ర నియోజకవర్గ శాసనసభ్యుడు మధుసూదన్ రెడ్డి ప్రత్యేక చొరవతో అడ్డాకుల మండలం కందూరు అనుబంధ గ్రామమైన వడ్డేపల్లికి రహదారి నిర్మాణానికి నిధులు మంజూరవడంతో పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి. వడ్డేపల్లి గ్రామానికి సరైన రహదారి లేకపోవడంతో గ్రామస్తులు ఎన్నో సంవత్సరాలుగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యను గుర్తించిన ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి కందూరు నుంచి వడ్డేపల్లి వరకు రోడ్డు నిర్మాణానికి రూ. 1.20 కోట్ల నిధులు మంజూరు చేయించి ఇటీవల శంకుస్థాపన చేశారు. శంకుస్థాపన అనంతరం కొద్ది రోజుల్లోనే పనులు వేగంగా కొనసాగుతుండటంపై గ్రామ ప్రజలు, యువకులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ గత పదేళ్ల పాలనలో నెరవేరని అభివృద్ధి పనులు ఇప్పుడు ప్రజాపాలనలో సాధ్యమవుతున్నాయని పేర్కొన్నారు. రోడ్డు నిర్మాణం పూర్తయితే గ్రామానికి రాకపోకలు సులభమవడంతో పాటు విద్యార్థులు, రైతులు, అత్యవసర సేవలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని గ్రామస్తులు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



## రెడ్ క్రాస్ సొసైటీ నెల రోజుల ప్రత్యేక సభ్యత్వ నమోదు కేంద్రాన్ని ప్రారంభించిన కలెక్టర్



**నారాయణపేట ప్రతినిధి మే 12 ప్రజా జ్యోతి**
జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ నెల రోజుల ప్రత్యేక సభ్యత్వ నమోదు కేంద్రాన్ని కలెక్టర్ కార్యాలయం ప్రజావాణి హల్లో ప్రారంభించిన జిల్లా కలెక్టర్ ప్రియాంక ఐఏఎస్ . ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చట్టభద్ధంగా ఏర్పడ్డ ఒక స్వచ్ఛంద సేవా సంస్థ. ప్రజలకు విపత్తుల్లో సేవలందిస్తుంది. అందుకే ప్రజలు ఈ సంస్థ లొ అధిక సంఖ్యలో సభ్యత్వం తీసుకొని సేవలు అందించాలని కోరారు. ఈ ప్రారంభ కార్యక్రమం లొ జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ కె. సుదర్శన్ రెడ్డి తోపాటు, రాష్ట్ర రెడ్ క్రాస్ వీజ మెంబెర్ శ్రీ ఆత్మరామ్, జిల్లా జూనియర్, యూత్ రెడ్ క్రాస్ కన్వీనర్ లు శ్రీ జొన్నల సుభాష్,డ శ్రీ నందు పటేల్, రెడ్ క్రాస్ పాట్రన్ జి.ఆర్.రెడ్డి మరియు మున్సిపల్ వైస్ ఛైర్పర్సన్ శ్రీమతి మంజుల గారు, సభ్యులు ఉమేష్,జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# చిన్ననాటి స్నేహబంధం... మానవత్వానికి నిలువెత్తు నిదర్శనం

**-మృత మిత్రుడి కుటుంబానికి అండగా నిలిచిన 2006 బ్యాచ్ స్నేహితులు**

**-నరసింహ కుమారుడి పేరుపై రూ.50 వేల ఫిక్స్డ్ డిపాజిట్**



**చిన్నంబావి మే 12 (ప్రజాజ్యోతి)**
చిన్నంబాయి మండల పరిధిలోని కొప్పునూర్ గ్రామంలో హృదయాలను కదిలించే మానవత్వ ఘటన చోటుచేసుకుంది. చిన్ననాటి స్నేహం ఎంత గొప్పదో, కష్టకాలంలో మిత్రబంధం ఎలా అండగా నిలుస్తుందో నిరూపిస్తూ 2005-06 పదో తరగతి పూర్వ విద్యార్థులు తమ మిత్రుడు వడ్డేమాన్ నరసింహ కుటుంబానికి అండగా నిలిచారు.రెండు నెలల క్రితం అనారోగ్యంతో మృతి చెందిన వడ్డేమాన్ నరసింహ లేకపోవడం కుటుంబాన్ని తీవ్ర విషాదంలోకి నెట్టింది. భార్య, కుమారుడు ఆర్థికంగా, భావోద్వేగంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం తెలుసుకున్న చిన్ననాటి మిత్రులు వెంటనే స్పందించారు. "స్నేహం మాటల్లో కాదు... అవసర సమయంలో తోడుగా నిలబడటంలో ఉంటుంది" అని చాటిచెప్పేలా ముందుకొచ్చారు.2006 సంవత్సరంలో పదో తరగతి చదివిన బ్యాచ్కు చెందిన మిత్రులు సంవత్సరాలు గడిచినా తమ అనుబంధాన్ని మరువలేదు. తమ మిత్రుడి జ్ఞాపకార్థం అతని కుమారుడి భవిష్యత్తు కోసం అందరూ కలిసి విరాళాలు సేకరించి మొత్తం రూ.50 వేల ఆర్థిక సహాయం అందించారు. ఆ మొత్తాన్ని ఎస్బీఐ బ్యాంకులో బాలుడి పేరుపై ఫిక్స్డ్ డిపాజిట్గా జమ చేసి భవిష్యత్తుకు భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న చల్లా మధు, సీకే ప్రవీణ్, హనుమంతు, బీచుపల్లి, ఉదయరాజు, ప్రతాప్రెడ్డి, అనూష, సునీత తదితరులు మరో గొప్ప నిర్ణయం తీసుకున్నారు. "నరసింహ పిల్లలకు భవిష్యత్తులో ఎలాంటి ఆపద వచ్చినా మేమంతా అండగా ఉంటాం" అంటూ కుటుంబానికి ధైర్యం చెప్పారు.ఈ సందర్భంగా చల్లా మధు భావోద్వేగంగా మాట్లాడుతూ..."వడ్డేమాన్ నరసింహ మా చిన్ననాటి మిత్రుడు. అతనితో గడిపిన జ్ఞాపకాలు మా జీవితాల్లో ఎంతో విలువైనవి. అతన్ని తిరిగి తీసుకురాలేము కానీ అతని కుటుంబం ఒంటరిగా అనిపించకుండా చూడటం మా బాధ్యత. కష్టకాలంలో తోడు నిలబడటమే నిజమైన స్నేహం" అని అన్నారు.స్థానికులు కూడా ఈ మిత్రబృందాన్ని అభినందిస్తూ ప్రశంసలు కురిపించారు. "ఇప్పటి కాలంలో స్నేహం చాలా వరకు మాటల్లోనే కనిపిస్తుంది. కానీ ఈ యువకులు చూపించిన సహకారం నిజమైన మానవత్వానికి ప్రతీక. ఇలాంటి సంఘటనలు సమాజానికి స్ఫూర్తిదాయకం" అని పేర్కొన్నారు.సాధారణంగా కష్టాలు ప్రతి కుటుంబానికీ వస్తాయి. కానీ ఆ సమయంలో మిత్రుడి కుటుంబానికి అండగా నిలబడటం చాలా అరుదు. కొప్పునూరులో జరిగిన ఈ ఘటన మాత్రం స్నేహబంధానికి కొత్త అర్థం చెప్పింది. నిజమైన స్నేహం కాలంతో తగ్గిపోదని... కష్టకాలంలో మరింత బలపడుతుందని మరోసారి నిరూపించింది.ఈ కార్యక్రమంలో 2006వ సం, పదవ తరగతి పూర్వ విద్యార్థులు చల్లా మధు. ప్రవీణ్ ,హనుమంతు, బీచుపల్లి,ఉదయరాజు, ప్రతాప్ రెడ్డి, అనూష, సునీత తదితరులు ఉన్నారు.

## జై శ్రీరామ్ నినాదాలతో మార్మోగిన గ్రామాలు

**– అంగరంగ వైభవంగా అంజన్న జయంతి వేడుకలు**



**మహమ్మదాబాద్, మే 12 ( ప్రజా జ్యోతి )**
మహమ్మదాబాద్ మండల కేంద్రంతో పాటు పరిసర గ్రామాలైన మొకర్లబాద్, జులపల్లి, దేశాయిపల్లి, నంచర్ల, చౌదర్పల్లి, మంగంపేట్ గ్రామాల్లో హనుమజ్జయంతి వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.
ఆంజనేయ స్వామి దేవాలయాల్లో ప్రత్యేక పూజలు, అభిషేకాలు, హోమాలు నిర్వహించగా తెల్లవారుజాము నుంచే భక్తులు భారీ సంఖ్యలో ఆలయాలకు తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు.
యువకులు, హనుమాన్ భక్తులు ఆయా గ్రామాల వీధుల గుండా శోభాయాత్రలు నిర్వహించగా "జై శ్రీరామ్", "జై హనుమాన్" నినాదాలతో గ్రామాలు మార్మోగాయి. భజన కార్యక్రమాలు, ఆధ్యాత్మిక ప్రసంగాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి.మహమ్మదాబాద్లో హనుమాన్ భక్తులు నిర్వహించిన పల్లకి సేవ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. చిన్నారులు నిర్వహించిన హనుమాన్ చాలీసా పారాయణం భక్తులను ఆధ్యాత్మిక భావోద్వేగాలకు గురిచేసింది. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రసాదాలను స్వీకరించారు.

## ఇంటర్ సప్లమెంటరీ పరీక్షలకు పటిష్ట భద్రతా ఏర్పాట్లు

### ఎస్పీ శ్రీనివాసరావు

గద్వాల,మే12(ప్రజా జ్యోతి ప్రతినిధి):తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 13వ,తేదీ నుంచి 21వ,తేదీ వరకు నిర్వహించనున్న ఇంటర్మీడియట్ సప్లమెంటరీ పరీక్షల సందర్భంగా జోగులాంబ గద్వాల జిల్లాలో పరీక్షలను ప్రశాంతంగా,పారదర్శకంగా నిర్వహించేందుకు జిల్లా పోలీసు శాఖ పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేపట్టినట్లు జిల్లా ఎస్పీ టి.శ్రీనివాసరావు తెలిపారు.జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేసిన 10 పరీక్షా కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.పరీక్షల నిర్వహణలో ఎటువంటి అంతరాయం కలగకుండా ప్రతి కేంద్రం వద్ద పోలీసు అధికారులు,సిబ్బంది అప్రమత్తంగా విధులు నిర్వహించాలని ఆదేశించారు.పరీక్షా కేంద్రాల పరిసరాల్లో శాంతిభద్రతల పరిరక్షణ కోసం ప్రతి కేంద్రానికి 100 మీటర్ల పరిధిలో బీఎన్ఎస్ఎస్ 163 సెక్షన్ (144 సెక్షన్) అమలులో ఉంటుందని తెలిపారు.కేంద్రాల సమీపంలో గుంపులుగా తిరగడం,అనవసరంగా నిలుచోవడం నిషేధమని స్పష్టం చేశారు.అదేవిధంగా పరీక్షా కేంద్రాల సమీపంలోని జిరాక్స్ సెంటర్లపై ప్రత్యేక నిఘా ఉంచాలని,పరీక్ష సమయాల్లో వాటిని మూసివేయించేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.పరీక్షా కేంద్రాల్లోకి సెల్ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను అనుమతించరాదని తెలిపారు.పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులను క్షుణ్ణంగా తనిఖీ చేసి కేంద్రాల్లోకి అనుమతించాలని పోలీసు సిబ్బందికి సూచించారు.జిల్లాలోని ప్రతి పరీక్షా కేంద్రాన్ని సంబంధిత పోలీసు అధికారులు ప్రత్యేకంగా సందర్శించి భద్రతా ఏర్పాట్లు పరిశీలించాలని ఎస్పీ ఆదేశించారు. ప్రశ్నాపత్రాలను పోలీస్ స్టేషన్ నుంచి పరీక్షా కేంద్రాలకు,పరీక్షల అనంతరం పోస్టాఫీస్కు తరలించే వరకు ప్రత్యేక ఎస్కార్ట్ ఏర్పాటు చేసి భద్రత కల్పించాలని తెలిపారు.పరీక్షల నిర్వహణలో ఎగ్జామ్ సూపరింటెండెంట్ సూచనల మేరకు సమన్వయంతో విధులు నిర్వహించాలని పోలీసు సిబ్బందికి ఎస్పీ సూచించారు.



## ఎల్ఓసి చెక్కు అందజేత

నారాయణపేట ప్రతినిధి మే 12 ప్రజా జ్యోతి
మంగళవారం కోయిలకొండ మండలంలోని రాంపూర్ గ్రామానికి చెందిన బండి చెన్నమ్మ గారికి ఇటీవల మల్కాపూర్ దగ్గర జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలై నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న తరుణంలో మెరుగైన చికిత్స కోసం ఎమ్మెల్యే గారిని స్థానిక సర్పంచ్ గోవర్ధన్ రెడ్డి గారు సంప్రదించగా ఇట్టి విషయాన్ని ఎమ్మెల్యే గారికి తెలియజేయగా తక్షణమే స్పందించి ప్రజా శ్రేయస్సే తమ లక్ష్యమని,వెంటనే నిమ్స్ సిబ్బందికి ఫోన్ చేసి మెరుగైన చికిత్స అందించాలని వారికి మెరుగైన వైద్యం కోసం 2,50,000/-రూపాయలు ప్రభుత్వం తరపున గ్రాజ మంజూరు చేయించి,బాధిత కుటుంబానికి ఈరోజు సర్పంచ్ చేతుల మీదుగా బాధిత కుటుంబానికి చెందిన వారికి అందజేశారు.దీంతో బాధిత కుటుంబం ఎమ్మెల్యే గారికి సర్పంచ్ గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ, సంతోషం వ్యక్తం చేశారు...



# కోటకొండ లో వరుసగా దొంగతనాలకు పాల్పడుతున్న దొంగల ముఠా





## ఆందోళనలో కోటకొండ ప్రజలు

నారాయణపేట ప్రతినిధి మే 12 ప్రజా జ్యోతి

నారాయణపేట మండలం కోటకొండ లో వరుసగా దొంగతనాలు వారంలో మూడవసారి .గత రెండుసార్లు బొక్కి సాయిలు, ప్రభంజన్ రావు, ఇళ్లను దొంగతనాలకు ప్రయత్నిస్తే ఎలాంటి దొంగతనాలు చేయకుండా పోయారు మూడోసారి సోమవారం అర్ధరాత్రి 12 గంటల సమయంలో చెవుల సుమిత్రమ్మ వైఫ్ ఆఫ్ రాములు అర్ధరాత్రి 12 గంటల సమయంలో ఆమె ఇంటి మిద్దె మీద నిద్రించడం జరిగింది, ఎప్పటిలాగే డోర్ లాక్ లు వేయడం , అని అర్ధరాత్రి 12 గంటల సమయంలో తలుపులు తెరిచిన శబ్దం రావడంతో లేచి చూడడంతో ఇద్దరు వ్యక్తులు పారిపోవడంతో అరుపులు కేకలు వేయడం జరిగింది, అప్పటికే పెట్రోలింగ్ కి వచ్చిన పోలీస్ వారు ఆమె అరుపులకు చుట్టుపక్కల వారు పోలీసు వారు వచ్చి ఏం జరిగిందని చూస్తే ఇంట్లో బీరువాలో పెట్టిన అర తులం చెవి కమ్మలు, 70 వేల రూపాయలు, కాళ్ళ పట్టీలు తీసుకెళ్లడంతో పెట్రోలింగ్ వచ్చిన పోలీసు వారు వెంటనే పరిశీలించడం జరిగింది కానీ దొంగలు దొరకకపోవడంతో అన్ని కోణాల్లో పరిశీలిస్తున్న పోలీసులు, సీసీకే చుట్టుపక్కల ఉన్న సీసీ కెమెరాలు పరిశీలిస్తున్న ఎస్సై సతీష్ రెడ్డి కానిస్టేబుల్స్ , వరుసగా గ్రామంలో దొంగతనాలు జరగడంతో గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున ఆందోళనకు గురవుతున్నారు వెంటనే వీరిని పట్టుకోవాలని ప్రజలు పోలీసు వారిని కోరుతున్నారు, గతవారం బొక్కిసాయిలు వ్యక్తి ఇంట్లో చొరబడి దొంగతనానికి ప్రయత్నించడంతో అక్కడి డోర్లు లాకులు ఉండడం, తర్వాత ప్రభంజన్ రావు, ఇంటి చుట్టూ రిక్కీ నిర్వహించడంతో ఎలాంటి దొంగతనం చేయలేదు, మళ్ళీ సోమవారం అర్ధరాత్రి 12 గంటలకు, చెవుల సుమిత్రమ్మ ఇంట్లో దొంగతనం చేయడం జరిగింది,దాంతో చుట్టుపక్కల ప్రజలు కోటకొండ గ్రామంలో ప్రజలు పెద్ద ఎత్తున ఆందోళనలకు గురవుతున్నారు, పోలీసులు అన్ని కోణాల్లో పరిశీలిస్తూ సీసీ కెమెరాలను పరిశీలిస్తున్నారు

# రేవంత్ రెడ్డి పాలనలో ఆడబిడ్డలకు న్యాయం జరగదా?

**మైనర్ బాలికపై అత్యాచారం చేసిన బండి సంజయ్ కొడుకును ఎందుకు అరెస్ట్ చేస్తలేరు?**

**నిందితుడు బీజేపీ కేంద్ర మంత్రి కొడుకైతే అరెస్ట్ చేయరా**

**బలిసినోడికి ఒక న్యాయం ఇతరులకు మరో న్యాయమా?ఐ**

**బండి సంజయ్ కొడుకును కాపాడే ప్రయత్నం చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి!**

**బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) నారాయణ పేట జిల్లా అధ్యక్షులు బొదిగెలి శ్రీనివాస్**

నారాయణపేట ప్రతినిధి మే 12 ప్రజా జ్యోతి

మైనర్ బాలికపై అత్యాచారం చేసిన బీజేపీ కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి బగీరథ్ ను పోలీసులు ఎందుకు అరెస్టు చేయడంలేదని బీఎస్పీ నారాయణ పేట జిల్లా అధ్యక్షులు బొదిగెలి శ్రీనివాస్ ప్రశ్నించారు.మంగళవారం మరికల్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పాలనలో ఆడబిడ్డలకు న్యాయం జరగదని మరో సారి నిరూపితమయ్యిందన్నారు.తెలంగాణ రాష్ట్రంలో బలిసినోడికి ఒక న్యాయం! ఇతరులకు మరో న్యాయమా అంటూ ప్రశ్నించారు.రేవంత్ రెడ్డి బీజేపీ తో ఉన్న రహస్య ఒప్పందంలో భాగంగానే బండి సంజయ్ కొడుకును కాపాడే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు.ఓట్ల కోసం నిత్యం హిందువుల గురించి మాట్లాడే బీజేపీ నాయకులు ఒక హిందూ మైనర్ బాలికకు అన్యాయం జరిగితే ఎందుకు నోరు మెదపడంలేదన్నారు. క్షణమే బండి భగీరథను పోక్సో చట్టం ప్రకారం అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు.



# నారాయణపేట జిల్లా సగర సంగం ఎన్నికలు

నారాయణపేట ప్రతినిధి మే 12

ప్రజా జ్యోతినారాయణపేట జిల్లా సగర సంఘం ఎన్నికలు మంగళవారం నాడు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి చంద్రశేఖర్ సగర ప్రధాన కార్యదర్శి సారధ్యంలో జరిగాయి నారాయణపేట జిల్లా సగర సంగం అధ్యక్షులుగా ఎడివెల్లి ఉప్పరి రాజు ప్రధాన కార్యదర్శిగా నిడుగుర్తి పురుషోత్తం కోశాధికారిగా జాజాపురం మన్నె మంకుష్ ఎన్నికయ్యారు అనంతరం నూతనంగా ఎన్నికైన కార్యవర్గం సభ్యులను రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర శాలలతో సన్మానించి అభినందించారు కార్యక్రమంలో జిల్లా నాయకులు మల్లికార్జున్ చెన్నయ్య సాగర్ విజయ సాగర్ ఆంజనేయులు వెంకటయ్య శంకరయ్య ఎల్లప్ప సాగర్ తదితరులు పాల్గొన్నారుఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి చంద్రశేఖర్ సగర మాట్లాడుతూ మట్టి తట్టాలు మూసి జీవనోపాధి సాగిస్తున్న సగర ఉప్పర కులస్తులను బిసి బి గ్రూప్ నుండి ఏ గ్రూపులో చేర్చాలని ప్రభుత్వాన్ని డిమాం డ్ చేశారు సాగర్ల సంక్షేమం కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని నామినేటెడ్ పోస్టులలో సాగరులకు ప్రాముఖ్యం కల్పించాలని కోరారు సగరులు రాజకీయాలలో చురుకుగా పాల్గొంటూ రాజ్యాధికారమే ధ్యేయంగా ముందుకు సాగాలని







## జమ్ములమ్మ-పరశురాముడు ఆలయ నిర్మాణానికి ఎమ్మెల్యే భూమిపూజ



మల్దకల్ మే12(ప్రజా జ్యోతి):

గద్వాల నియోజకవర్గంలోని మల్దకల్ మండల కేంద్రంలో శ్రీ శ్రీ జమ్ములమ్మ అమ్మవారు--పరశురాముడు స్వామి దేవాలయ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి భూమిపూజ నిర్వహించి,పనులను ప్రారంభించారు. మంగళవారం నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే ఆలయ నిర్మాణానికి ప్రత్యేక పూజలు నిర్వహించి కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు.అనంతరం మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీధర్ గౌడ్ ఎమ్మెల్యేకు,అమ్మవారు - పరశురాం దేవాలయాల స్థల దాతలకు శాలువా కప్పి ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ గ్రామ సర్పంచ్ చిట్టెమ్మ గోపాల్,మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ శ్రీధర్ గౌడ్,మాజీ ఎంపీపీ రాజారెడ్డి,చంద్రశేఖర్ రెడ్డి,ఆలయ కమిటీ చైర్మన్ ప్రహ్లాదరావు,నాయకులు విక్రమ్ సింహారెడ్డి,వెంకటన్న,నారాయణ,వీరన్న గౌడ్, నరేందర్,మధు,నర్సింహులు,లక్ష్మన్న,సవారన్న,పరశురాముడు,ప్రవీణ్,తిమ్మరాజు, తిమ్మప్ప,తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ సిబ్బందికి దుస్తుల పంపిణీ...



నారాయణపేట ప్రతినిధి మే 12 ప్రజా జ్యోతి

మండల కేంద్రమైన ధన్వాడలో గ్రామపంచాయతీ సిబ్బందికి కెంచే కుసుమ యాదయ్య పుత్రుడు కీ॥శే॥నరసింహరాజు జన్మదిన సందర్భంగా మంగళవారం గ్రామపంచాయతీ సిబ్బందికి పంది రామచంద్రయ్య చేతుల మీదుగా దుస్తులను పంపిణీ చేయడం జరిగింది.ప్రతి ఏడాది మాదిరిగా ఈ ఏడు కూడా గ్రామపంచాయతీ సిబ్బందికి దుస్తులు పంపిణీ ఎస్ వి ఫ్యాషన్ వరల్డ్ ఆధ్వర్యంలో చేయడం జరిగింది. గ్రామ సర్పంచ్ జ్యోతి రామచంద్రయ్య మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో చేయాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ అభినందిస్తూ కెంచే రఘురాజ్ కి శాలువాతో సన్మానం చేశారు ఇట్టి కార్యక్రమంలో పంది రామచంద్రయ్య మాకం సురేందర్ మాకం దీపక్ రాజ్. కృష్ణ గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర నూతన డీజీపీ సివి ఆనంద్ ను కలిసిన మంత్రి వాకిటి శ్రీహరి, కుంభం శివకుమార్ రెడ్డి

నారాయణపేట ప్రతినిధి మే 12 ప్రజా జ్యోతి

రాష్ట్ర నూతన డీజీపీగా నియమితులైన సీవీ ఆనంద్ గారు మినిస్టర్స్ క్వార్టర్స్‌లో రాష్ట్ర పశుసంవర్ధక, పాడిపారిశ్రామికాభివృద్ధి, మత్స్య, యువజన సర్వీసులు, క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి గారిని మరియు మాజీ డీసీసీ అధ్యక్షుడు కుంభం శివకుమార్ రెడ్డి గారిని మర్యాదపూర్వకంగా కలిశారు.నూతన డీజీపీగా నియమితులైన సీవీ ఆనంద్‌గారికి మంత్రి వాకిటి శ్రీహరి మరియు మాజీ డీసీసీ అధ్యక్షుడు కుంభం శివకుమార్ రెడ్డి శు భాకాంక్షలు తెలిపారు.

